
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 223 | ఆగస్టు 01, 2025 | వెల : రూ.3-00



మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి

4లో..

# మెడి "కిల్" షాప్స్!?



- ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు
- విచ్చలవిడిగా యాంటీబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ అమ్మకాలు
- ఫార్మసిస్ట్ పేరు ఒకరిది.. షాప్ మరొకరిది
- ఇష్టారాజ్యంగా మెడికల్ షాపుల నిర్వహణ
- నెలవారి మామూళ్లతో తనిఖీలకు అధికారుల స్వస్తి!
- ఆఫీస్ కే పరిమితమవుతున్న డ్రగ్ కంట్రోలర్స్!?
- ఏడాదిలో కనీసం ఒక్కసారైనా క్షేత్రస్థాయి పరిశీలన చేయరా?

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

గ్రేటర్ వరంగల్ నగరంలో మెడికల్ మాఫియా మూడు పువ్వులు ఆరు కాయలు కాదు.. ముప్పై పువ్వులు.. అరవై కాయలకు మించి అన్నట్టుగా సాగుతోంది. దోపిడీని రకరకాల రూపాల్లో రూటు మార్చి మరీ సాగిస్తున్నారు. నగరంలో మెడికల్ షాపుల నిర్వహణ వ్యవహారం పైన అసలు పట్టించుకునే వారే లేరా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

మెడికల్ షాప్‌లలో కొన్నింటిలో పేరు ఒకరిది ఉండగా, అందులో ఉండే సర్టిఫికెట్ మరొకరిది ఉంటుండటం గమనార్హం. 'వేద న్యూస్' తెలుగు దినపత్రిక ఫోకస్ టీమ్ క్షేత్రస్థాయి పరిశీలనలో ఇలాంటి మెడికల్ దుకాణాలు వెలుగు చూశాయి. సదరు షాపులలో ఫార్మసిస్ట్ లేకుండానే కొందరు నిర్వహిస్తున్నారు. ఆర్ఎంపీ కోసం



క్లినిక్‌కు అద్దె చెల్లించి పక్కనే మరో రూంలో మందులు అమ్ముతున్నారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా కేంద్రాల వరకు ఈ సంస్కృతి వ్యాపించిందని చెప్పొచ్చు. పర్యవేక్షణ లేకపోవడంతోనే మెడికల్ షాపుల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్లు తీసుకొని షరా 'మామూలు'గా కార్యాలయానికే పరిమితం కావడంతో.. మెడికల్ దందా భారీ స్థాయిలో జరుగుతోంది. ఫలితంగా ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉండటమే కాదు, వారి ప్రాణాలు గాలిలో దీపంలా మారుతున్నాయి.

**- ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలుచోట్ల అర్హత లేకుండా ఇతరుల సర్టిఫికెట్ల పేరు మీద మెడికల్ షాపులు నడుపుతున్నారు. అలాంటి చోట ఇంటర్ చదివిన వారిదే పెత్తనం. వారు ఎలాంటి రశీదులు లేకుండా జబ్బు పేరు చెబితే మందులు అమ్ముతున్నారు. ఏదైనా సమస్య వస్తే ఇబ్బంది అవుతుందనే వారు సదరు మందు తమ వద్ద

మిగతా 4వ పేజీలో..



## ఖండాంతరాలు దాటిన ప్రేమ పెళ్లి

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

ఇరుగుపొరుగు.. గ్రామాలు పట్టణాలు జిల్లాలు..రాష్ట్రాలతో పాటు..దేశాలు దాటి..ప్రేమ వివాహాలు సాగుతున్నాయి. విద్య కోసం..ఉద్యోగ జీవనం కోసం.. విదేశాలకు వెళు తున్న..భారతీయ యువత అక్కడి అమ్మాయిలతో మనసులు పంచుకుంటూ పెద్దలను ఒప్పించి మన స్వదేశంలో మన భారతీయ పద్ధతిలో అత్యంత ఘనంగా వివాహ వేడుకలు నిర్వహించుకుంటున్నారు. వరంగల్ పోచమ్మ మైదానికి చెందిన డాక్టర్ అశోక్ సునీతల కుమారుడైన రితేష్ అమెరికాలోని పిట్స్ బర్గ్ చెందిన జూలీయాన్ అమ్మాయితో గురువారం వెంకటేశ్వర గార్డెన్లో ప్రేమ వివాహాన్ని అత్యంత ఘనంగా బంధుమిత్రులు కుటుంబ సమేతంగా నిర్వహించారు. మన వివాహ తంతును అమెరికా అమ్మాయి కుటుంబ సభ్యులు ఆధ్యాంతం ఆనందంగా.. జరుపుకోవడం పెళ్లికి విచ్చేసిన అందర్నీ ఆకట్టుకుంది.

## మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేద న్యూస్, గంభీరావు పేట :**



మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కేకే మహేందర్ రెడ్డి లతో కలిసి గంభీర్ రావు పేట మండలం లింగన్న పేట గ్రామంలో శ్రీ షిర్డీ సాయిబాబా గ్రామ సమాఖ్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిపే 3వ పెట్రోల్ బంక్ ప్రారంభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పేదల సంక్షేమం ఎజెండాగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే ఇండియా ప్రపంచం కొనియాడేలా ఇందిరమ్మ పాలన చేసిందని అన్నారు.

బ్యాంకుల జాతీయకరణం, గరిబీ హఠావో నినాధంతో ప్రత్యేక కార్యక్రమాలు, కూడు,గుడు,గుడ్డ అమలు, దళితులకు భూ పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. పేద ప్రజల, మిడిల్ క్లాస్ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ వారి అభ్యున్నతికి పని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.గత పాలకులు ప్రజల ప్రయోజనాలు పట్టించుకోలేదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తమ హయా ంలో

మిగతా 4వ పేజీలో..

## బీసీ హాస్టల్లో కుళ్ళిపోయిన ఉల్లిగడ్డలు

**- ఆకస్మిక తనిఖీలో బయటపడ్డ బాగోతం - వార్డెన్ పై కమలాపూర్ ఎంపీడీవో తీవ్ర ఆగ్రహం**

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ ను కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్నటువంటి భోజనం మెనూ కు సంబంధించిన ఆహార పదార్థాలు బియ్యం, కూరగాయలు వాటి నాణ్యతను పరిశీలించారు. అక్కడే పాడైపోయి ఉన్న ఉల్లిగడ్డలను చూసి హాస్టల్ వార్డెన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాడైపోయిన కూరగాయలను ఎప్పటికప్పుడు తొలగించి తాజా కూరగాయలను మాత్రమే కొనుగోలు చేయాలని వాటితో మాత్రమే వంట చేసి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని హాస్టల్ వార్డెన్ కట్టయ్య ను ఆదేశించారు. ఈ వర్షాకాలంలో వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున హాస్టల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వసతి గృహంలోని గదులు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే టాయిలెట్లు శుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా తగిన రిపేర్లు చేసుకోవాలని, విద్యార్థులు ఆడుకోవడానికి వాలీబాల్, షటిల్ వంటి ఆటకు సంబంధించిన కోర్టులు హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు భోజనం అందించే విషయంలో అలసత్వం ప్రదర్శించరాదని మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన, పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థులకు హాస్టల్లో ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని దానికి తగ్గట్లుగా హాస్టల్ సిబ్బంది కృషి చేయాలని హాస్టల్ వార్డెన్ కు ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు సూచించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**వేద న్యూస్, ముస్తాబాద్ :**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ముస్తాబాద్ మండల నామాపూర్ గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, టాయిలెట్స్, స్టోర్ రూమ్ లను స్వయంగా తిరిగి పరిశీలించారు. విద్యార్థులచే హిందీ ఇంగ్లీష్ పాఠాలను చదివించి పలు ప్రశ్నలు అడిగి సమాదానాలు రాబాట్టారు. స్కూల్ లోని విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారు ఏమి తిన్నారు ఎలా ఉంది ఫుడ్ అని అడిగి తెలుసుకుని, టేబుల్ టెన్నిస్ గేమ్స్ ఆడాలని పేర్కొన్నారు. హాజరు వివరాలు స్వయంగా పరిశీలించి అటెండెన్స్ వివరాలు తెలుసుకున్నారు.



## ప్రమాద స్థలాలు గుర్తింపు

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్,ఎస్పీ, ఆదేశాల మేరకు సిరిసిల్ల నుండి కరీంనగర్ కు వెళ్లే దారిలో వేములవాడ మండలం నాంపెల్లి కూడలి రుద్రవరం బోయినిపల్లి మండలం ఆరేపెల్లి, కొదురుపాక, కూడలి ఆరేపెల్లి వంతెన వెంకట్రావు పల్లె వరకు ప్రమాదలు సంబవించే రోడ్డును తనిఖీ చేసి ప్రమాదలు జరిగే రోడ్డుపైన రంబుల్ స్ట్రిప్, స్టడ్స్ లైట్స్ మరియూ సోలార్ లైట్లు అజార్డ్ మార్కర్స్ వేగనియంత్రణ కోసం అమర్చుటకై స్థలాలను ఎంపిక చేశారు. ఇందులో జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మణ్, మోటార్ వాహన తనిఖీ అధికారి వంశీధర్, జిల్లా రవాణా శాఖ సభ్యులు సంగీతం శ్రీనాథ్, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజు,సిరిసిల్ల వేములవాడ రహదారి భవనాల అధికారులు డిప్యూటీ ఇంజనీరు శాంతయ్య, వరప్రసాద్ ఏ ఈ ఈ నవ్య, అలాగే సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రైనీ లైసెన్స్ సర్వేయర్లకు న్యాయం చేయాలి

**వేద న్యూస్ , హన్మకొండ:**

ట్రైనీ లైసెన్స్ సర్వేయర్ సిస్టమ్( ఎల్ ఎస్ ఎస్)లకు ఇటీవల ఎగ్జామ్ నిర్వహించారు. కానీ ప్రశ్న పత్రం సమయంకు మించి ఉండటంతో అన్యాయం జరిగిందని ట్రైనీ ఎల్ ఎస్ ఎస్ లు వాపోయారు. గురువారం హనుమకొండ జిల్లా కార్యాలయంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఏ. వెంకట్ రెడ్డి ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎల్ ఎస్ ఎస్ ట్రైనింగ్ లో భాగంగా థియరీ పరీక్ష మరియు ప్లాటింగ్ అదే విధంగా ఫీల్డ్ కార్యక్రమంలో ప్రాక్టికల్ అబ్జర్వేషన్లు జతపరచబడినవి. ఈ అబ్జర్వేషన్లు ఎడ్యుకేషన్ మానిటరింగ్ సెంటర్ ఆధ్వర్యంలో వ్యవస్థపరచబడినవి. థియరీ ప్రశ్న పత్రంలో ఆంగ్లం మరియు తెలుగు లో విభిన్నంగా ప్రశ్నలు రావడం, ప్రశ్న పత్రాలలో టోపో డీటెయిల్స్ యందు తప్పులు జరిగాయి. థియరీ ప్రశ్న పత్రం లో సమాధానాలు పూర్తి చేయడానికి సమయపాలన పూర్తిగా సమంజసంగా లేకపోవడం వల్ల 3 గంటల పరీక్షను నిర్వర్తించడంలో, జవాబులు సరళంగా రాయడంలో ఆటంకం అయ్యిందన్నారు. ప్లాటింగ్ ప్రశ్న పత్రంలో ఇచ్చిన పార్ట్ ఏ టిప్పన్ స్కెచ్ ముద్రణ సరిగా లేకపోవడం, ఆఫ్ సెట్ పొడవు 5 చైన్స్ దాటిపోవడం, చాల్తా నంబర్ సరిగా లేకపోవడం, ప్రింట్ సరిగా లేక అక్షరాలు స్పష్టంగా లేకపోవడం, ప్లాటింగ్ పేపర్ లో థియరీ ప్రశ్నలు రావడం వలన తమకు అన్యాయం జరిగిందని చెప్పారు.



జిల్లా శిక్షణ కేంద్ర%శీ%లో అధికారుల బృందం, అధ్యాపక బృందం తాలిమ్ (తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ మేనేజ్‌మెంట్) మెటీరియల్ ప్రకారం 100 శాతం థియరీ, ప్రాక్టికల్స్ నేర్పించారని అన్నారు. అయినప్పటికీ ప్రశ్నలు మెటీరియల్ నుండి ఇవ్వకుండా అన్యాయం చేసారని వాపోయారు. అలాగే తాలిమ్ గైడ్ లైన్స్ మరియు స్టడీ మెటీరియల్ కు విరుద్ధంగా ప్రశ్న పత్రాల తయారీ జరిగింది. ప్రశ్న పత్రాలను స్టడీ మెటీరియల్ను ఆధారం చేసుకొని తయారుచేయాలనీ మరల పరీక్షలను నిర్వహించాలని జవాబు పత్రాలలో పేజీలను పెంచాలని ప్లాటింగ్ లో ప్రింటింగ్ క్లారిటీ గా ఇవ్వాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

# కేజీబీవీ హైస్కూల్లో కుళ్ళిపోయిన కూరగాయలు..!

**వేద న్యూస్ , దుగ్గొండి :**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం దుగ్గొండి మండలం కేజీబీవీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును సందర్శించి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ హెల్త్ క్యాంప్ లో బ్లడ్ గ్రూప్, షుగర్ థైరాయిడ్, కళ్ళ పరీక్షలు, ఎనిమియా, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలను నిర్వహించి హెల్త్ కార్డులో ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క కార్డు లో వివరాలు నమోదు చేసి ఈ క్యాంపు లను తరచుగా నిర్వహించడం జరుగుతుందని, పిల్లల ఆరోగ్య పరిస్థితులను బట్టి వారికి మందులు మరియు ఆహార అందించుటకు టీచర్లు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. పరీక్షించిన అనంతరం విద్యార్థులకు కిషోర రక్ష ఆరోగ్య కార్డు లను కలెక్టర్ అందజేశారు. అనంతరం కేజీబీలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కలెక్టర్ పరిశీలించారు.



కుళ్ళిపోయిన కూరగాయలను చూసి జిల్లా కలెక్టర్ వంట మనుషులపై ఆగ్రహం వ్యక్తం చేసి వారిని మార్చాల్సిందిగా హెడ్మాస్టర్ కు సూచించారు. స్టోర్,కిచెన్ రూమ్ ను పరిశీలించి శుభ్రంగా ఉండేలా తరచూ క్లీన్ చేయాలని ఈగలు దోమలు రాకుండా పెనాయిల్ వేసి శుభ్రం చేయాలని, వర్షాకాలం శుభ్రత పాటించాలని లేదంటే పిల్లలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలతో కలిసి భోజనం చేసి పిల్లలకు ఎక్కువ ఉప్పు, కారం పులుపు తగ్గించాలని సూచించారు. కస్తూరిబా స్కూల్లో ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ ను పరిశీలించి అందులో స్లీపింగ్ బెడ్స్ గురించి ఇద్దరు విద్యార్థులు కంప్లైంట్ బాక్స్ లో వేయడం జరిగిందని అందుకు తగిన ఏర్పాట్లు చేయుటకు ప్రయత్నం చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం కస్తూరిబా స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా సూచిస్తూ జిల్లా కలెక్టర్, జడ్పీ సీఈవో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ సాంబశివరావు, తాసిల్దార్ రాజేశ్వర్ రావు, కేజీబీవీ హై స్కూల్ హెడ్మాస్టర్ మంజుల ఎంపీడీవో అరుంధతి, డాక్టర్స్, నర్సులు, ఎఎన్ఎమ్స్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్వో భిక్షపతికి ఔల్స్ ఘన సన్మానం

**వేద న్యూస్, హన్మకొండ:**

హనుమకొండ అటవీ రేంజ్ అధికారి పెంటా బిక్షపతి పదవి విరమణ ఆత్మీయ సన్మానం గురువారం జరిగింది. ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ(ఔల్స్) వారు ఈ ప్రోగ్రామ్ లో పాల్గొని వారిని ఆత్మీయంగా ఘనంగా సన్మానించారు. ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ తో గత 8 ఏండ్లుగా ఎన్నో అటవీ సంరక్షణ కార్యక్రమాలను ఆయన కలిసి చేశారు. అదే విధంగా హనుమకొండకు దగ్గరలో ఉన్న ఇనుపరాతి గుట్టలను రక్షించుటలో స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసుకొని ఎఫ్ఆర్ఓ భిక్షపతి గారు ముందుకు నడిచారు. ఆ రకంగా ఇప్పుడు ఉన్న ఇనుపరాతి గుట్టలను రక్షించుటలో ఆయన ముఖ్యపాత్ర వహించారని, తమను కూడా రక్షించడంలో అవకాశం కల్పించి ఇనపరాతి గుట్టలను ఇప్పటివరకు కాపాడగలరని ఔల్స్ వారు ఈ సందర్భంగా తెలిపారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీసీఎఫ్. భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ డాక్టర్ డి.బీమా నాయక్ ఐ.ఎఫ్.ఎస్. సర్కిల్ , జిల్లా అటవీ అధికారి కొత్తగూడెం కిష్టాగౌడ, ఐ.ఎఫ్.ఎస్, హనుమకొండ, వరంగల్, జనగాం జిల్లాల అటవీ అధికారి అనుజ్ అగర్వాల్, ఐఎఫ్ఎస్, హనుమకొండ జిల్లా అటవీ అధికారిణి బి.లావణ్య, ఐఎఫ్ఎస్, భద్రాద్రి సర్కిల్ ఫ్లైయింగ్ స్వాడ్ కృష్ణమాచారీ, హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, రేంజ్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, అటవీ శాఖ సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు హాజరయ్యారు.

# గొప్ప మనసు చాటుకున్న సోనూసూద్

**వేదన్యూస్ డెస్క్:**

నటుడు సోనూసూద్ మరోసారి గొప్ప మనసు చాటుకున్నారు. నిన్న తన 52వ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మరో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 500 మంది వృద్ధులకు ఇందులో ఆశ్రయం కల్పించనున్నట్లు తెలిపారు. ఎవరూ లేని వృద్ధులకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ ప్రయత్నమని ఆయన పేర్కొన్నారు. ఇందులో వృద్ధులకు ఆశ్రయం ఇవ్వడంతో పాటు వైద్య సంరక్షణ, పోషకాహారం కూడా అందించనున్నట్లు తెలిపారు. దీంతో ఈ రియల్ హీరోపై మరోసారి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. కాగా, సోనూసూద్ మహమ్మారి కరోనా సమయంలో దేశంలో ఏ కష్టం వచ్చినా వెంటనే స్పందించి రియల్ హీరో అనిపించుకున్న విషయం తెలిసిందే. ఎంతోమందికి సాయం చేసి ఆదుకున్నారాయన.



# అనుమతి లేని విద్యాసంస్థలపై విచారణ జరిపించాలి

**వేద న్యూస్, కరీంనగర్ :**




కరీంనగర్ పట్టణంలో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు.ఎస్.ఎఫ్.ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న పర్మిషన్ లేకుండా నడుపుతున్న జూనియర్ కళాశాలలను మూసివేయాలని కోరుతూ డిఐఈఓ ఆఫీస్ ముందు ధర్నా చేసిన అనంతరం వినతి పత్రం అందించడం జరిగింది. అనంతరం ఆ సంఘ జిల్లా కార్యదర్శి సంద గణేష్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జూనియర్ కళాశాలలో పర్మిషన్ లేని కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని హెచ్చరించారు. ఓకే క్యాంపస్ పేరుతో అనేక క్యాంపస్లు నడుపుతున్న డిఐఈఓ ఎంక్వయిరీ చేసి నడుపుతున్న క్యాంపస్ ల పైన విచారణ కమిటీ వేయాలని కోరారు.




# బదిలీపై వెళ్లిన ఏపీఎం శ్రీధర్ రెడ్డికి సన్మానం

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా పనిచేస్తున్న కొప్పుల శ్రీధర్ రెడ్డి ఏటూరు నాగారం మండలానికి బదిలీపై వెళుతున్నందున గురువారం మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపిఎం శ్రీధర్ రెడ్డిని మండల సమాఖ్య పాలకవర్గం, గ్రామ సంఘాల సభ్యులు పుష్పగుచ్ఛ అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సురేఖ మండల సమాఖ్య అధ్యక్షురాలు గడిపే సుమలత మాట్లాడుతూ బదిలీ కావడం సహజమని బదిలీ అయిన వారు ఏ మండలంలో పనిచేసిన తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని కోరారు. ఏపీఎం శ్రీధర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా శాయంపేట మండలంలో ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సురేఖ మండల సమాఖ్య కార్యదర్శి అమ్మ వసంత, కోశాధికారి దాసరి కల్పనాదేవి, సీసీలు గాజుల కేదార్, గుర్రం విజయ్ కుమార్, దొమ్మటి ప్రభాకర్, బోట్ల హేమలత, అకౌంటెంట్ గోలి అనిత, గ్రామైక్య సంఘాల అధ్యక్షురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి గేదెలు!

- బాధితుల వినూత్న నిరసన
- షెడ్డు నిర్మించే వరకు తీసుకెళ్లం: లలిత ఓదెలు



**వేద న్యూస్, భూపాలపల్లి:**

అధికారులు తమ గేదెల షెడ్డును కూల్చివేసినందుకు బాధితులు వినూత్న నిరసన తెలిపారు. ఏకంగా అధికార పార్టీ శాసన సభ్యుడి క్యాంప్ ఆఫీసులోనికే తమ గేదెలను తీసుకెళ్లడం గమనార్హం. బాధితురాలి వివరాల ప్రకారం..జయశంకర్ భూపాలపల్లి జిల్లా వేషాలపల్లి గ్రామంలోని తమ బర్ల షెడ్డును అధికారులు కూల్చేశారని, దాంతోనే తాము ఎమ్మెల్యే కార్యాలయానికి గేదెలతో వచ్చి నిరసన తెలిపామని రైతు దంపతులు కూరాకుల ఓదెలు, లలిత పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చెప్పినందుకే తమ గేదెల షెడ్డును అధికారులు అన్యాయంగా కూల్చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే తాము గేదెలను తీసుకెళ్లి నిరసన తెలిపామని వెల్లడించారు. ఎమ్మెల్యే చెబితేనే కూల్చేశామని పోలీసులు చెప్తున్నారని, షెడ్డు లేకుండా తమ గేదెలు ఎక్కడ ఉండాలని పాడి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క రూపాయి తీసుకోకుండా అతనికి ఓటు వేసినందుకు ఆయన తమకు ఇచ్చే బహుమతి ఇదేనా? అంటూ వారు నిలదీశారు. షెడ్డు నిర్మించే వరకు గేదెలను తీసుకెళ్లే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు

# జాతీయ ప్రయోజనాలను కాపాడటానికి భారతదేశం అన్ని చర్యలు తీసుకుంటుంది

**- సుంకాల యొక్క చిక్కులను ప్రభుత్వం పరిశీలిస్తోంది - అమెరికా సుంకాలపై గోయల్**

**వేదన్యూస్ డెస్క్:**

జాతీయ ప్రయోజనాలను కాపాడటానికి మరియు ప్రోత్సహించడానికి భారతదేశం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ గురువారం అన్నారు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగస్టు 1 నుండి అమెరికాకు దేశీయ ఎగుమతులపై 25 శాతం సుంకాలు మరియు జరిమానాను ప్రకటించిన ఒక రోజు తర్వాత. పార్లమెంటు ఉభయ సభలలో స్వయంగా ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ సుంకాల యొక్క చిక్కులను ప్రభుత్వం పరిశీలిస్తోందని మరియు సుంకాలపై రైతులు, ఎగుమతిదారులు, లు మరియు పరిశ్రమ సంస్థలతో సహా అన్ని వాటాదారులతో సంప్రదింపులు జరుపుతోందని అన్నారు. "మన రైతులు, కార్మికులు, వ్యవస్థాపకులు, ఎగుమతిదారులు, లు మరియు పరిశ్రమలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని రక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుంది. మన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి మరియు ముందుకు తీసుకెళ్లడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము" అని ఆయన అన్నారు. ఇటీవలి అభివృద్ధి యొక్క చిక్కులను ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన అన్నారు. ఎగుమతిదారులు, పరిశ్రమలతో సహా అన్ని వాటాదారులతో మంత్రిత్వ శాఖ నిమగ్నమై ఉందని గోయల్ చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఆగస్టు 1 నుండి భారతదేశం నుండి వచ్చే అన్ని వస్తువులపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు, అంతేకాకుండా రష్యన్ ముడి చమురు మరియు సైనిక పరికరాలను కొనుగోలు చేసినందుకు పేర్కొనబడని జరిమానాను కూడా విధించారు. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం ఆరో రౌండ్ చర్చల కోసం ఆగస్టు 25 నుండి అమెరికా వాణిజ్య బృందం భారతదేశాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఈ ఆశ్చర్యకరమైన ప్రకటన వచ్చింది. వ్యవసాయం మరియు పాడి రంగాలపై అమెరికాకు సుంకం రాయితీలు ఇవ్వడంపై భారతదేశం తన వైఖరిని కఠినతరం చేసినందున గోయల్ వ్యాఖ్యలు ముఖ్యమైనవి - భారతదేశంతో వాణిజ్య చర్చలలో అమెరికా యొక్క కీలక డిమాండ్.



ఆటో విడిభాగాలతో పాటు రత్నాలు, ఆభరణాలు మరియు ఇతర శ్రమతో కూడిన రంగాలకు భారతదేశం అమెరికా నుండి దిగుమతి సుంకం రాయితీలను కోరుతోంది. 2030 నాటికి వస్తువులు మరియు సేవలలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ప్రస్తుత 191 బిలియన్ల నుండి 500 బిలియన్లకు రెట్టింపు చేయాలనే లక్ష్యంతో రెండు దేశాలు మార్చి నుండి ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నాయి. ఇప్పటివరకు ఐదు రౌండ్ల చర్చలు పూర్తయ్యాయి.

ఆరవ రౌండ్ చర్చల కోసం, అమెరికా బృందం ఆగస్టు 25 నుండి భారతదేశాన్ని సందర్శిస్తోంది. ఈ సంవత్సరం శరదృతువు (అక్టోబర్-నవంబర్) నాటికి ఒప్పందం యొక్క మొదటి దశను ముగించాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు. %దీూా% కి ముందు ఇరుపక్షాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కూడా పరిశీలిస్తున్నాయి. భారతదేశం మరియు అమెరికా మార్చి 2025లో న్యాయమైన, సమతుల్యమైన మరియు ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు ప్రారంభించాయని, ఒప్పందం యొక్క మొదటి దశ 2025 శరదృతువు నాటికి పూర్తవుతుందని ఆయన అన్నారు. కేవలం ఒక దశాబ్దంలో, భారతదేశం ఫ్రాజిల్ 5లో ఒకటి నుండి ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా వేగంగా రూపాంతరం చెందిందని మంత్రి అన్నారు. "మన సంస్కరణలు, మన రైతులు, మరియు వ్యవస్థాపకుల కృషి కారణంగా మనం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి టాప్ 5 ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదిగాము. కొన్ని సంవత్సరాలలో మనం 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తామని కూడా విస్తృతంగా అంచనా వేయబడింది" అని గోయల్ అన్నారు.

నేడు, అంతర్జాతీయ సంస్థలు మరియు ఆర్థికవేత్తలు భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రకాశవంతమైన ప్రదేశంగా చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచ వృద్ధిలో భారతదేశం దాదాపు 16 శాతం వాటాను అందిస్తోందని ఆయన అన్నారు. ట్రంప్ మరోసారి భారతదేశం మరియు రష్యా మధ్య సన్నిహిత సంబంధాల కోసం తీవ్రంగా విమర్శించారు మరియు మాస్కోతో న్యూ ఇండియా ఏమి చేస్తుందో తనకు పట్టింపు లేదని అన్నారు.

"రష్యాతో భారత్ ఏం చేసినా నాకు పట్టదు. వారు తమ చనిపోయిన ఆర్థిక వ్యవస్థలను కలిసి తగ్గించుకోవచ్చు, ఎందుకంటే నాకు అంతే ముఖ్యం" అని ఆయన అన్నారు.

"మేము భారతదేశంతో చాలా తక్కువ వ్యాపారం చేసాము, వారి సుంకాలు చాలా ఎక్కువగా ఉన్నాయి, ప్రపంచంలోనే అత్యధికం" అని ఆయన అన్నారు. గత దశాబ్దంలో, మేక్ ఇన్ ఇండియా చొరవ ద్వారా భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని గోయల్ అన్నారు. "భారతదేశంలోని యువ, నైపుణ్యం కలిగిన మరియు ప్రతిభావంతులైన శ్రామిక శక్తి భారత పరిశ్రమ యొక్క ఆవిష్కరణ మరియు పోటీతత్వాన్ని నడిపిస్తోంది. గత 11 సంవత్సరాలుగా మా ఎగుమతులు క్రమంగా పెరిగాయి" అని ఆయన అన్నారు, పెరుగుతున్న రక్షణాత్మక ప్రపంచంలో, భారతదేశం ఆస్ట్రేలియా మరియు దేశాలతో పరస్పరం ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుందని ఆయన అన్నారు.

# ప్రపంచంలోనే ఫస్ట్ టైం

**వేదన్యూస్ డెస్క్:**

కర్ణాటకలోని కోలార్‌లో ఒక శాస్త్రీయ అద్భుతం వెలుగులోకి వచ్చింది. జిల్లాకు చెందిన ఒక మహిళకు ప్రపంచంలో మరెవరిలోనూ కనిపించని అరుదైన రక్త వర్గం ఉందని వెలుగులోకి వచ్చింది. 38 ఏళ్ల మహిళను కొన్ని రోజుల క్రితం గుండె శస్త్రచికిత్స కోసం కోలార్‌లోని ఆసుపత్రిలో చేర్చారు. ఆమె రక్త నమూనాను పరీక్షించిన తర్వాత వైద్యులు ఆశ్చర్యపోయారు. ప్రపంచాన్నే ఆశ్చర్యపరిచే షాకింగ్ విషయాన్ని వైద్యులు గుర్తించారు. ఆమె బ్లడ్ గ్రూప్ ఇంతకు ముందు ప్రపంచంలోనే ఎన్నడూ చూడది. ఆ మహిళ బ్లడ్ గ్రూప్. ఇది సాధారణంగా అందరిలోనూ కనిపిస్తుంది. కానీ ప్రత్యేకత ఏమిటంటే అందుబాటులో ఉన్న బెంగళూరు బ్లడ్ సెంటర్‌లోని అడ్వాన్స్‌డ్ ఇమ్మ్యునోహెమటాలజీ రిఫరెన్స్ లాబొరేటరీకి పంపారు. అత్యాధునిక ప్రయోగశాలలో పరీక్షించినప్పుడు, ఆమె రక్తం




పాన్-రియాక్టివ్ గా గుర్తించారు. అన్ని టెస్టుల తర్వాత ఇది వేరే ఏ వ్యక్తి రక్తంతోనూ సరిపోని బ్లడ్‌గ్రూప్ అని తేలింది. దాంతో వారి కుటుంబంలోని మరో 20 మంది సభ్యుల నుండి రక్త నమూనాలను సేకరించి అనుకూలత కోసం పరీక్షించారు. అయినప్పటికీ, ఆమె రక్తం మరే ఇతరుల బ్లడ్ గ్రూప్‌తోను మ్యాచ్ కాలేదని తేలింది. ఇన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ, ఆమె గుండె శస్త్రచికిత్స రక్తం ఇవ్వకుండా చాలా జాగ్రత్తగా జరిగిందని రోటరీ బెంగళూరు చిటికే బ్లడ్ సెంటర్ డైరెక్టర్ అంకిత్ మాథుర్ తెలిపారు. సదరు మహిళ, ఆమె కుటుంబం రక్త నమూనాను అంతర్జాతీయ రక్త గ్రూప్ రిఫరెన్స్ లాబొరేటరీకి పంపగా, చరిత్రలో ఎప్పుడూ నమోదు కాని కొత్త యాంటిజెన్ వారి రక్తంలో ఉందని తేలింది. 10 నెలల నిరంతర పరీక్ష, ప్రయోగాల తర్వాత ఇది కనుగొనబడింది. దీనిని క్రోమర్ బ్లడ్ గ్రూప్ సిస్టమ్ అని పిలిచే కొత్త రకం బ్లడ్‌గ్రూప్‌గా వర్గీకరించారు. దీనిని అనే సంక్షిప్త రూపం ద్వారా గుర్తించవచ్చు. అంటే క్రోమర్, అంటే భారతదేశం, బెంగళూరు. జూన్‌లో ఇటలీలోని మిలన్‌లో జరిగిన ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్ 35వ ప్రాంతీయ సమావేశంలో ఈ అపూర్వమైన పరిశోధన ప్రకటించబడింది. ప్రపంచంలో ఈ రక్త వర్గం ఉన్న ఏకైక వ్యక్తి ఆ మహిళ ఒక్కరే.

# 10 రాష్ట్రాల్లో 41 బర్డ్ ఫ్లూ కేసులు..

**- కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది - రాజ్యసభకు కేంద్రం లిఖితపూర్వక సమాధానం**

**వేదన్యూస్ డెస్క్:**

ఈ ఏడాది ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో 41 బర్డ్ ఫ్లూ కేసులు నమోదయ్యాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోందని తెలిపింది. బుధవారం రాజ్యసభ కు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ శాఖల మంత్రి ప్రొఫెసర్ ఎస్పీ సింగ్ బఘేల్ పేర్కొన్నారు. అయితే ఈ ఇన్‌ఫెక్షన్‌లు పక్షి జాతికి చెందని పులి, సింహం, చిరుత, దేశవాలీ పిల్లుల్లో కూడా కనిపించాయని మంత్రి తెలిపారు. అంటే మానవుల్లో కూడా బర్డ్ ఫ్లూ రిస్క్ పెరిగే ప్రమాదం ఉందనడానికి ఇది సంకేతమని మంత్రి పేర్కొన్నారు. ఈ ఏడాది జూలై 24 నాటికి భారత్‌లో మొత్తం 41 బర్డ్ ఫ్లూ కేసులు వెలుగుచూశాయని, గడిచిన ఐదేళ్లలో నమోదైన కేసులతో పోల్చుకుంటే ఈ సంఖ్య తక్కువేనని తెలియజేశారు. 2024లో జూలై 24 నాటికి 49 కేసులు నమోదయ్యాయని, 2021లో అత్యధికంగా 118 కేసులు నమోదయ్యాయని వెల్లడించారు. అతి తక్కువగా 2023లో 15 కేసులు మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు మహారాష్ట్ర, ఛత్తీసగఢ్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, బీహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కేసులు నమోదయ్యాయని మంత్రి తన రిటన్ రిప్లేలో పేర్కొన్నారు. బర్డ్ ఫ్లూ నియంత్రణకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు.








# బీజేపీతో బంధం తెంచుకున్న పన్నీర్ సెల్వం..!

**వేదన్యూస్ డెస్క్:**

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ పన్నీర్‌సెల్వం నేతృత్వంలోని అన్నాడీఎంకే క్యాడర్ హక్కుల పునరుద్ధరణ కమిటీ గురువారం బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. పన్నీర్‌సెల్వం, ఇతర ప్యానెల్ సభ్యులతో కలిసి జరిగిన విలేకరుల సమావేశంలో ప్రముఖ నేత, కమిటీ సలహాదారు ప్రస్తుతి ఎస్ రామచంద్రన్ ఈ ప్రకటన చేశారు. "ఇకపై కమిటీ ఎన్డీఏలో భాగం కాదు" అని రామచంద్రన్ విలేకరులతో అన్నారు. ప్రజలతో మమేకం కావడానికి, కమిటీ స్థావరాన్ని బలోపేతం చేయడానికి పన్నీర్‌సెల్వం త్వరలో తమిళనాడులోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తారని ఆయన అన్నారు. రాజకీయ పరిస్థితిని బట్టి, భవిష్యత్తులో రాజకీయ పొత్తులపై తాము నిర్ణయం తీసుకుంటుందని రామచంద్రన్ అన్నారు. గురువారం పన్నీర్ సెల్వం నాయకత్వంలో వాలంటీర్ల హక్కుల పునరుద్ధరణ కమిటీ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ పరిస్థితి, భవిష్యత్తును పరిగణనలోకి తీసుకుని తాము నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్‌తో సంబంధాలను తెంచుకుంటున్నాం. నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ నుండి వైదొలగడానికి గల కారణం దేశం మొత్తానికి తెలుస్తుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకుంటే.. పన్నీర్ సెల్వం తమిళనాడు అంతటా పర్యటించి ప్రజలను, స్వచ్ఛంద సేవకులను కలుస్తారు. ప్రస్తుతం మేం ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోవడం లేదు. ఇకపై ఎప్పటికీ బిజెపి కూటమిలో భాగం కాము. భవిష్యత్తులో పరిస్థితిని బట్టి ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలో నిర్ణయిస్తాం రామచంద్రన్ స్పష్టం చేశారు.

ఇటీవలే అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం, ఓపీఎస్ బృందంతో కూడిన నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్‌తో పొత్తు పెట్టుకుంది. రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఉంటారని కూడా చెబుతున్నారు. ఇప్పటికే అన్నాడీఎంకే ఎవరిదిఅనే దానిపై ఎడప్పాడి పళనిస్వామి, పన్నీర్‌సెల్వం మధ్య విభేదాలు ఉన్నాయి. అందులో ప్రస్తుత అన్నాడీఎంకే జనరల్ సెక్రటరీ ఎడప్పాడి పళనిస్వామికి మద్దతుగా ఆదేశాలు జారీ చేసిన తర్వాత అన్నాడీఎంకేను మళ్ళీ కైవసం చేసుకునే లక్ష్యంతో ఓపీఎస్ బృందం ఎడప్పాడి పళనిస్వామికి వ్యతిరేకంగా మద్దతుదారులు, స్వచ్ఛంద సేవకులను సేకరిస్తోంది. దీని కారణంగానే నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్‌లో చేరిన అన్నాడీఎంకేతో కలిసి పనిచేయలేక ఓపీఎస్ బృందం అధికారికంగా పార్టీని విడిచిపెట్టింది.

# భారత్ లో పర్యటించనున్న ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు



వేదన్యూస్ డెస్క్ :

ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్ మార్కోస్ జూనియర్ ఆగస్టు 4 నుంచి భారత్ లో పర్యటించనున్నారు. ఆగస్టు 4 నుంచి 8 వరకు పర్యటన కొనసాగనుంది. ప్రధాని నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు ఆయన భారత్‌కు వస్తున్నారు. ఈ విషయాన్ని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు మార్కోస్‌తోపాటు ఆయన సతీమణి మడామే లూయిస్ ఆరనేటా మార్కోస్ కూడా భారత్‌కు రానున్నారు. వారితోపాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నతాధికారులు, వ్యాపార ప్రతినిధులతో కూడిన ఉన్నతస్థాయి బృందం కూడా వారితోపాటు భారత్‌కు రానుంది. ఆగస్టు 8న బెంగళూరులో పర్యటించి ఫిలిప్పైన్స్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. కాగా మార్కోస్ ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు అయిన తర్వాత భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. పర్యటనలో భాగంగా మార్కోస్ ఆగస్టు 5న ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యి పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించనున్నారు. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో కూడా మార్కోస్ భేటీ కానున్నారు. కాగా భారత్, ఫిలిప్పైన్స్ మధ్య 1949 నవంబర్ నుంచి దౌత్య సంబంధాలు మొదలయ్యాయి. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సముద్ర సహకార, వ్యవసాయ, ఆరోగ్య, ఫార్మా, ద్రౌపది ముర్ము, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో కూడా మార్కోస్ భేటీ కానున్నారు. కాగా భారత్, ఫిలిప్పైన్స్ మధ్య 1949 నవంబర్ నుంచి దౌత్య సంబంధాలు మొదలయ్యాయి. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సముద్ర సహకార, వ్యవసాయ, ఆరోగ్య, ఫార్మా,డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో పరస్పర సంబంధాలు బలపడుతూ వస్తున్నాయి.

# మెడి"కిల్" షాప్స్!?

కొన్నట్టుగా బిల్లు ఇవ్వడం లేదు. ఈ షాపులలో డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించే వాటిలో యాంటిబయాటిక్స్, పెయిన్ కిల్లర్స్ అధికంగా ఉంటున్నాయి. డాక్టర్లను సంప్రదించకుండానే చాలామంది ఆయా మందులు వాడి ఆరోగ్యం మరింత పాడు చేసుకుంటున్నారు.

**– బాధ్యత మరిచిన డ్రగ్ కంట్రోలర్స్?**

గ్రేటర్ వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల రశీదులు లేకుండా మందులను విక్రయిస్తున్నారు. నగరంలో అయితే చాలా చోట్ల ట్యాబ్లెట్స్ పేరు చెబితే చాలు.. ఇచ్చేస్తున్నారు. దాంతో ఆయా మందులను తిని చాలామంది లేని పోనీ రోగాల బారిన పడుతున్నారు. ఇలాంటి ప్రమాదాలను నివారించాల్సిన డ్రగ్స్ కంట్రోలర్స్.. ఏడాదికి ఒకసారి కూడా తనిఖీలు చేయకపోవడంతో మెడికల్ షాప్ నిర్వాహకులు ప్రజల ప్రాణాలతె చెలగాటం ఆడటమే కాదు.. తాము చెప్పిందే వేదం.. తాము ఏలిందే రాజ్యం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. కాగా, ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన అధికారులు, తమ విధిని నిర్వర్తించకుండా ఆఫీసులకే పరిమితం కావడం సరికాదని, అలా చేసేవారిపై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలను మెడికల్ మాఫియా నుంచి కాపాడాలని నగరవాసులు కోరుతున్నారు.

# భారత్-రష్యాతో ఏ ఒప్పందం చేసుకున్నా మాకు అభ్యంతరం లేదు

- ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ట్రంప్ స్పందన
- భారత్, రష్యా వారి ఆర్థిక వ్యవస్థను మరింత పతనం చేసుకుంటున్నాయన్న ట్రంప్
- దిమిత్రీ ఇంకా అధ్యక్షుడ్నని అనుకుంటున్నారని ఆగ్రహం

**వేదన్యూస్ డెస్క్:**



భారత్‌తో రష్యా ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు అభ్యంతరం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఆ దేశాలు వారి ఆర్థిక వ్యవస్థను మరింత దిగజార్చుకుం టున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా భారత్, రష్యా వాణిజ్య సంబంధాలపై ఆయన మరోసారి స్పందించారు. భారత్ అత్యధిక సుంకాలు విధిస్తోందని, అందుకే న్యూఢిల్లీతో తాము చాలా తక్కువగా వ్యాపారం చేస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. రష్యా, అమెరికా కలిసి ఎలాంటి వ్యాపారాలు చేయడం లేదని ఆయన తేల్చి చెప్పారు. భారత్ దిగుమతులపై ట్రంప్ 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి భారీగా చమురును కొనుగోలు చేయడమే ఇందుకు కారణమని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్‌పై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. తమతో వాషింగ్టన్ గేమ్ ఆడుతోందని దిమిత్రి అంటున్నారని, బహుశా తనే ఇంకా అధ్యక్షుడిగా ఉన్నానని భావిస్తున్నాడేమోనని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

నిర్మించిన శ్రీరాంసాగర్, మానేర్, నాగార్జున సాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులు నేటికి ప్రజలకు సేవలు అందిస్తున్నాయని అన్నారు. రైతును రాజు చేసేందుకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను ప్రారంభించామని అన్నారు. మహిళలకు వడ్డి లేని రుణాలు పథకం ప్రారంభించి రెండు సార్లు ఇప్పటికే చెల్లింపులు చేశామని అన్నారు. గత పాలకులు వడ్డీ లేని రుణాల లబ్ది మహిళలకు ఎగొట్టిందని ఆయన విమర్శించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఐకేపి ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించడంతో పాటు లోన్ బీమా, ప్రమాద బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.

మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, అర్హులైన పేదలకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,మన జిల్లాలో ఒక పెట్రోల్ బంక్ దివ్యాంగుల ద్వారా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహిళా సంఘాల ద్వారా నడిపే పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా నారాయణ పేట జిల్లాలో మొదటిసారిప్రారంభిరుచారనిఅనంతరం సంగారెడ్డి జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటైందని, రాష్ట్రంలో మహిళా సంఘాల ద్వారా నడిచే 3వ పెట్రోల్ బంక్ సిరిసిల్ల జిల్లాలో ప్రారంభించామని అన్నారు.

రాబోయే 3 నెలలో మహిళా సంఘాల ద్వారా మరో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెట్రోల్ బంక్ ద్వారా లక్షల రూపాయల ఆదాయం వస్తుందని, ఆ నిధులను రివాల్వింగ్ ఫండ్ లో పెట్టి బాగా వినియోగించుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను త్వరగా పూర్తి చేయడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది కు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ ఆదికారి లక్ష్మీ రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ లక్ష్మి, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ పదిమంది తక్షణమే రాజీనామా చేయాలి

- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై రాజయ్య
- ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో సభాపతి చర్యలు తీసుకోవాలని డిమాండ్
- చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టు వారిని అనర్హులుగా ప్రకటిస్తుందన్న రాజయ్య
- ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ప్రజలు గుణపాఠం చెబుతారన్న రాజయ్య

**వేదన్యూస్ డెస్క్:**

పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజయ్య డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో సభాపతి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడాన్ని ఆయన స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి మూడు నెలలలోపు స్పీకర్ చర్యలు తీసుకోవాలని, వారిని అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్పీకర్ చర్యలు తీసుకోకపోతే సుప్రీంకోర్టు సుమోటోగా ఆయా ఎమ్మెల్యేలను ఆరేళ్ల వరకు పోటీకి అనర్హులుగా ప్రకటిస్తుందని తెలిపారు. ఆరేళ్ల వరకు కనీసం వార్డు మెంబర్లుగా కూడా పోటీ చేయడానికి వారు అనర్హులు అవుతారని వ్యాఖ్యానించారు. ఆరు నూరైనా ఆరు నెలల్లో ఉప ఎన్నికలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నిర్ణయాన్ని పక్కన పెట్టి అధికార పార్టీలోకి వెళ్లిన వారికి ప్రజలు గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.



# మూడు నెలల్లో నిర్ణయం తీసుకోండి

- ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం
- పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు తీర్పు
- మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

**వేదన్యూస్ డెస్క్:**



తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. నిర్ణీత కాలవ్యవధిలో స్పీకర్లు నిర్ణయం తీసుకోకపోవడంతో గతంలోనూ కాలవ్యవధిని నిర్ణయిస్తూ ఆదేశాలిచ్చిన సుప్రీంకోర్టు తాజా తీర్పులో కొన్ని కీలక అంశాలను ప్రస్తావించింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగంలో పార్లమెంట్ (శాసన వ్యవస్థ), సుప్రీంకోర్టు, పాలన వ్యవస్థ మూల స్తంభాలుగా ఉన్నాయి. ఇందులో వాటి అధికారాలు, పరిధులు వాటికున్నాయి. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం రాజ్యాంగ మౌలిక సూత్రాల ప్రకారం, పార్లమెంట్ రూపొందించిన చట్టాల ప్రకారం నడచుకోవాల్సి ఉంటుంది. కొత్తగా రూపొందించే చట్టాలు రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విఘాతం కలిగించేలా ఉన్నప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకుని, వాటిని రద్దు చేసే అధికారం ఉంది. ఈ క్రమంలో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు శాసన వ్యవస్థకు, న్యాయ వ్యవస్థకు మధ్య అనేక వివాదాలు తలెత్తాయి. ఎవరు సుప్రీం అన్న ప్రశ్న ఎదురైంది. శాసన వ్యవస్థలో స్పీకర్ లేదా చైర్మన్ సుప్రీం అయినప్పటికీ.. ఆయన తీసుకున్న నిర్ణయాలు న్యాయసమీక్షకు లోబడి ఉంటాయని రాజ్యాంగం చెబుతోంది. తాజాగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును లోతుగా విశ్లేషిస్తే.. రాజ్యాంగ స్వరూపాన్ని మరోసారి గుర్తుచేసినట్టు అర్థమవుతోంది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు అన్నది వ్యాజ్యం. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని, నిర్ణీత కాలవ్యవధిలో నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని, లేదంటే నేరుగా అనర్హత వేటు విషయంలో సుప్రీంకోర్టే నిర్ణయం తీసుకోవాలని పిటిషనర్లు కోరారు. అనర్హత అభియోగాలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలలో దానం నాగేందర్ (ఖైరతాబాద్), ప్రకాష్ గౌడ్ (రాజేంద్రనగర్), గూడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), కాలే యాదయ్య (చేవెళ్ల), సంజయ్ కుమార్ (జగిత్యాల), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), పోచారం శ్రీనివాస్ రెడ్డి (బాన్సువాడ), తెల్లం వెంకట్రావ్ (భద్రాచలం), బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి (గద్వాల) ఉన్నారు. వీరిలో దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ పార్టీ తరఫున బీ-ఫాం తీసుకుని లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. మిగతా నేతలు పార్టీలు మారి కండువాలు కప్పుకోవడం లేదా విప్ బేఖాతరు చేయడం వంటి చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డారని పిటిషనర్లు వాదించారు.

ఆ కేసు తెలంగాణ హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు చేరుకుంది. సర్వోన్నత న్యాయస్థానంలో సుదీర్ఘ వాదోపవాదనలు జరిగాయి. స్పీకర్‌కు గడవు నిర్ణయించి ఆ లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించే అధికారం సుప్రీంకోర్టుకు లేదని స్పీకర్ తరఫు న్యాయవాదులు వాదించారు. గతంలో అనేక కేసుల్లో రాజ్యాంగ ధర్మాసనాలు ఇచ్చిన తీర్పులు, రాజ్యాంగంలోని కొన్ని అధికరణల ప్రకారం సుప్రీంకోర్టు అధికారాలు ఏంటి అన్నది పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వివరించారు. కోర్టు విచారణ సమయంలో ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేల్లో గూడెం మహిపాల్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తాము పార్టీ మారలేదని, %దీ=ా%లోనే కొనసాగుతున్నామని తెలిపారు. మొత్తంగా ఈ వాదనల అనంతరం సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించింది.

– అందుకే మీకు ఈ పని అప్పగించింది..

ఆ ప్రకారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ 3 నెలల్లోగా తన వద్దకు వచ్చిన అనర్హత వేటు పిటిషన్లపై విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. పార్టీ ఫిరాయింపుల అభియోగాలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల్లో ఎవరైనా విచారణను మరింత జాప్యం చేసే ప్రయత్నాలు చేస్తే, అనుమతించవద్దని కూడా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఒకవేళ అలా ఎవరైనా చేస్తే.. ఆ ఎమ్మెల్యేకు ప్రతికూలంగా నిర్ధారణకు రావొచ్చని కూడా వెల్లడించింది.

# గొర్రెల పంపిణీ కేసులో దూకుడు పెంచిన ఈడీ..

**- సోదాల్లో వెలుగులోకి విస్తుపోయే నిజాలు!**

**వేదన్యూస్ డెస్క్:**

గొర్రెల పంపిణీ కేసులో ఈడీ విచారణ కొనసాగుతోంది. ఏసీబీ కేసు ఆధారంగా ఈసీఐఆర్ నమోదు చేసి రంగంలోకి దిగింది. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ 10 చోట్ల సోదాలు నిర్వహించింది ఈడీ. సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, జూబ్లీహిల్స్, అత్తాపూర్‌తో పాటు పలు చోట్ల సోదాలు చేసింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, కాంట్రాక్టర్ ఖాజా మొయినొద్దీన్, మాజీ ఓఎస్డీ కల్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు జరిపింది. లోలోన కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయాల్లో కూడా ఈడీ సోదాలు జరిపింది. ఈక్రమంలో మాజీ ఓఎస్డీ కల్యాణ్‌ను అదుపులోకి తీసుకున్న ఈడీ.. కొన్ని గంటల పాటు విచారించారు. అంతకుముందు దిల్‌సుఖ్‌నగర్‌లోని కల్యాణ్ ఇంట్లో ఈడీ సోదాలు చేసింది. కల్యాణ్ ఇంట్లో భారీగా నోట్ల కట్టలు స్వాధీనం చేసుకుంది. దిల్‌సుఖ్ నగర్‌లో ఐదుప్లాట్లు, నగర్‌లో బినామీల పేర్లతో ఇండిపెండెంట్ ఇళ్లు కొనుగోలు చేసినట్లు గుర్తించింది. మనీలాండరింగ్ జరిగినట్టు గుర్తించింది. గొర్రెల పంపిణీలో ప్రైవేట్ వ్యక్తులతో లాలూచీ పడ్డట్లు నిర్ధారించింది. రైతులకు చెల్లించాల్సిన రూ.2.10 కోట్లు.. అప్పటి సీఈవో రాంచందర్‌తో కలిసి కల్యాణ్ పంచుకున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు ఈకేసులో కీలక నిందితుడిగా ఉన్న మొయినుద్దీన్ విదేశాల్లో ఉన్నారు. ఈకేసులో ఏ1గా ఉన్న మొయినుద్దీన్ భార్య ఖాతాలోకి భారీగా నగదు మళ్లించినట్లు గుర్తించారు ఈడీ అధికారులు. మొయనుద్దీన్ భార్య ఉంటున్న మూవీ టవర్స్‌లో తనిఖీలు నిర్వహించారు. ఓవరాల్‌గా గొర్రెల పంపిణీ కేసులో.. రూ. 700 కోట్ల అవినీతి జరిగిందంటూ ఏసీబీ కేసు నమోదు చేశారు. గతంలోనే ఏసీబీ పలువురిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించింది. ఈ కేసులో పశుసంవర్ధక శాఖ మాజీ ఎండీ రాంచందర్‌నాయక్, మాజీ ఓఎస్డీ కల్యాణ్ సహా మొత్తం 17మందిని ఏసీబీ గతంలోనే అరెస్ట్ చేసింది. కల్యాణ్ సహా కొందరు బెయిల్‌పై బయటకు వచ్చారు. గొర్రె పిల్లల కొనుగోలు కోసం కొండాపూర్‌లోని 'లోలోనా ది లైవ్ కంపెనీ'కి గత బీఆర్ఎస్? ప్రభుత్వం కాంట్రాక్ట్ ఇచ్చింది. ఆ సంస్థకు చెందిన సయ్యద్ ఖాజా మొయినొద్దీన్‌తో పాటు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రవికుమార్, కేశవసాయి ఏపీలో 18 మంది రైతుల దగ్గర 133 యూనిట్ల గొర్రెలను కొనుగోలు చేశారు. వీటికి సంబంధించిన 2కోట్ల 10 లక్షలు తమ బినామీల అకౌంట్స్‌లో డిపాజిట్ చేసుకున్నారు. తమకు రావాల్సిన డబ్బును ఏపీలోని వివిధ జిల్లాలకు చెందిన ఇతరుల అకౌంట్స్‌లో డిపాజిట్ అయినట్లు గుర్తించారు. 2023 డిసెంబర్‌లో గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును కాంగ్రెస్ సర్కార్.. ఏసీబీకి బదిలీ చేసింది. అదే సమయంలో ఖాజా మొయినొద్దీన్, ఆయన కొడుకు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసుపై ఈడీ ఫోకస్ నగదు లావాదేవీలు, అధికారుల పాత్రపై దర్యాప్తు చేస్తుంది.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073